In addition to the 24 different forms of the same Lord, NĀRĀYANA incarnated nine times so far, to protect the Devotees, to kill the Demons (Satans) and to establish DHARMA (The righteous conduct). These nine incarnations are : Mathsya (Fish), Kōorma (Turtle), Varāha (Boar), Nrusimha (Man-Lion), Vāmana (Dwarf), Parāsurāma, Rāma, and Krishna. In the present age, called Kaliyuga, HE will again incarnate as KALKI for the same reasons mentioned above. The twenty four forms of Nārāyanaand the ten incarnations mentioned above are called VISHNU TATVAS. There is NO difference between the original SUPREME PERSON NĀRĀYANA and the other 23 forms. THEY ARE ALL ONE AND THE SAME. He is called BHAGAVĀN (meaning, One who is having all six opulances - strength, wealth, knowledge, fame, beauty and renunciation) or PARAMĀN or the supreme personality of God-head. From Him all other heavenly persons were created. The 329,999,999 celestial persons, whom we generally call as Gods, are in fact, different officers or Post-holders in the Kingdom of the ONE GOD, NĀRĀYANA. Brahma is incharge of creating the Universe; Shiva is in charge of giving happiness and causing destruction, Lakshmi is in charge of wealth; Saraswathi is in charge of education; Ganēsha is in charge of removing all the obstacles. The first created person is Brahma, and He is created by NĀRĀYANA. "Adi Sakti" is His internal potency or Yoga Māya. Indra is the king of all heavenly persons. It is only HE, the Supreme Person, NĀRĀYANA, the God, the BHAGAWAN, the ADI PURUSHA (The Premival Person), who can create, maintain and annihilate all UNIVERSE!

......

(Ā as in Sauce, Ē as in Tame, ŌŌ as in Good)

Our contributor: Dr. Kanumatha has been a professor in Nuclear Physics in Andhra University and the carribean. Right now he performs religious rites at the Hindu Temple, NY.


MANGALA GOURI MANIKONDA

Real Estate Sales Representative

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment property
- Relocation assistance

CONTACT ME AT (201)-297-7422 (Res)
(201)-297-1800 (off)

# అమెరికా యిల్లాలి ముచ్చట్లు (2).. కిరణ్మయి, HASBROUCK HTS. NEW JERSEY

మానవ జీవితంలో పెళ్ళి అనేది ఒక ముఖ్య సంఘటన. భవిష్యత్తు సుఖమయమో, దుఃఖమయమో వివాహమే నిర్ణయిస్తుంది. దేశకాల పరిస్థితులను బట్టి వివాహ రీతులు, పద్ధతులు మారుతూ వుంటాయి. అయితే ఈ మార్పుల వల్ల కొన్ని సమయములలో వివాహము రద్దయి, విడాకులకు దారి తీసే ప్రమాదమూ వుంది. ఇప్పుడైతే ఇలా ఇలా చెప్తున్నాను గానీ నా పెళ్ళిచూపులప్పుడు ఈ ఆలోచనలూ, అనుభవాలు ఏవీ లేవు. అలా అని యిప్పుడు వేరు పడుతున్నామా అంటే అదీ లేదు. సంసారం అనేది ముఖ్యం, సహజీవనం మనకు అవసరం అని అనుకుంటే ఈ అభిప్రాయ భేదాలు, వేరు పడడాలు రావు. మనిషి అన్న తరువాత ఎన్నో ఊహలు వుంటాయి. ఆశలూ వుంటాయి. కానీ, మనకున్న జీవితకాలంలో అన్ని ఆశలు తీర్చుకోవడానికి తగిన సమయం వుంటొద్దూ! ఉన్నదాంలోనే సంతృప్తి చెందడం నేర్చుకోవాలి. ఈ విషయములలో మన భారతీయ వ్యవస్థలో ఎంతో మంచి వుంది. అక్కడి ఆచారాలు, పద్ధతులు, థియరీ కావు. ఎన్నో వేల సంవత్సరముల నుండి అనుభవంలో ఏర్పరచినవి. ఇవన్నీ తరువాత మాట్లాడుదాము కానీ, ముందుగా నా పెళ్ళిచూపుల తతంగం వినండి. వారి మేనమామ వచ్చి వెళ్ళినప్పటి నుండి మాయింట్లో ప్రతిరోజూ చర్చన భర్చనలూ, నాకు గుణపాఠములూనూ. ఆయన ఓ రెండువారముల పాటు వచ్చి 10-11 మంది అమ్మాయిలను చూస్తారట. అమ్మాయిలతో విడిగా మాట్లాడే ఏర్పాటు చేయాలట. అమ్మాయి కూడా కావలసివస్తే ప్రశ్నలూ అవీ వేసి ఆయన గారిని గురించి తెలుసుకోవచ్చట. మొదట్లో నాకు పెద్ద కోపం వచ్చింది. అమెరికా పెళ్ళిలంటే ఎంతో ఉత్సాహమేసింది. ఏవేవో తీయని కలలు కనేదాన్ని. భవిష్యత్తు సుందరంగా కనిపించేది. వళ్ళు గగుర్పాటు చెందేది. ఈ విధంగా ఆ 11 మంది అనుకుంటారుగా. మరి పెళ్ళయ్యేది ఒక్కరికేగా. మిగతా వారందరూ నిరుత్సాహపడిపోరూ. కొందరు తమలో ఏదో తక్కువయిందని Inferiority Complex అలవరచుకోవడం కద్దు. ఈ Interviewలు ఏమిటో. పూర్వంలో రాజకుమారి స్వయంవరం చేసుకునేది రాజకుమారుల గుణగణాలు తెలిసిన మీదట. ఇదేమిటో అంతా తారుమారు. అందుకే కోపం వచ్చి నాకీ పెళ్ళిచూపులు వద్దు అని గోల చేసినది. మా యింట్లో చిన్నసైజు భారత యుద్ధం జరిగింది. అర్జునునకు కృష్ణుడు గీత చెప్పినట్లు మా అమ్మ అంత కొప్పడక నాకు పెక్కు బోధలు చేసింది. ఆడపిల్ల జీవితం అరటాకు మీద ముల్లు లాంటిదని, తామరాకు మీది నీటిబొట్టు లాంటిదని. చివరకు తేలిందేమిటంటే నా యిష్టాయిష్టాలను, మా అమ్మానాన్నల జీవితపాఠాలు over-take చేయడం. వీటిని గురించి మా ఆయన్ని అడుగుతే ఆయన అంటారుగదా. "ముందు అప్పటి నా విషయం ఆలోచించు. చదువు ముగిసింది. ఉద్యోగంలో ఉన్నాను. పెళ్ళి చేసుకుందామనిపించింది. నాకున్న Educational qualifications గాక అమెరికాలో ఉంటున్నాననేది ఓ పెద్ద Super qualification అని తెలుసు. దాని మీది మోజుకొద్దీ అమ్మాయిల నిజస్వరూపములను దాచేస్తారేమోనని భయం. అదీగాక అమెరికాలో Dating దాన్వరు


**SAVE TAXES**

CONSULT

**DAMA VENKAIAH**

FOR

Tax Planning
Accounting Services
Tax Preparation
Audit Representation
IRA/KEOGH Plans
Personal Financial Planning
Deferred Annuities
Tax Advantaged Investments
Income Splitting Devices
Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

(212) 762-7173

LOW COST QUALITY TERM PLANS

$100,000 INSURANCE

| MALE AGE | NO CASH TERM | LEVEL PREMIUM CASH VALUE TERM Premium | Age 65 CASH |
|---|---|---|---|
| 25 | 121 | 443 | 161,000 |
| 30 | 124 | 513 | 105,000 |
| 35 | 129 | 649 | 75,000 |
| 40 | 164 | 992 | 72,000 |
| 45 | 245 | 1371 | 57,000 |

NO COST PERMANENT INSURANCE

*Pay only 7/8 years
*Have full protection all along
*Get 3 to 4 times money back at 65
*Annual Premium $942 and up.

call DAMA VENKAIAH, (718) 762-7173
(718) 961-3654


NORTHWESTERN MUTUAL LIFE
QUIET COMPANY, MILWAUKEE, WISCONSIN

## అమెరికాయిల్లాలి ముచ్చట్లు (16వ పేజీ తరువాయి.

పాత పెళ్ళయినా ఒకరి మీద ఒకరికి Respect, Not being in the way అనే Individualistic గా ఉండటం చూస్తుంటే ఏది మంచిదో ఏది చెడ్డదో అనే నిర్ణయానికి రాలేకపోయాను. అందుకని ఈ ప్రశ్న-జవాబుల కార్యక్రమము ఏర్పాటు చేస్తే బాగుంటుందేమో అనుకున్నాను అన్నారాయన. ఆయన పిచ్చి గాకపోతే, ఇండియాలో మధ్యతరగతి కుటుంబాలలో పెరిగిన ఆడపిల్లలకు ప్రశ్నలు వేసే ధైర్యం, ప్రశ్నలకు జవాబులు చెప్పే స్తోమత ఎక్కడున్నాయి. ధైర్యాంటుంటే గానీ పదిమందిలో తిరుగనిస్తేనా! నాలుగేళ్లలో మగపిల్లల్లో కొంచెం ఎక్కువగా మాట్లాడితే పెద్ద పెట్టారు. అభిప్రాయాలను నిక్కచ్చిగా చెప్తే పొగరుమోతు. అలా కాకుండా ప్రతిదానికీ తలాడిస్తే డూడూ బసవన్న. ఒకవేళ ప్రశ్నలు అడిగామనుకోండి. ఆ వచ్చిన మూర్తిరక్ మహానుభావుడు ఆ ప్రశ్నలకు సరియైన సమాధానం చెప్తాడని నమ్మకం ఏమిటి? ఆదిలోనే చిడిపి కొడుతో! ఇవన్నీ నాకూ వచ్చాయి. అమ్మగార్ని మాట్లాడాను. ధైర్యం తెచ్చుకుని తన అమ్మని గూర్చి అడిగాను. MBA చేశానన్నారు. ఉద్యోగం గురించి తనే చెప్పారు కంపెనీలో పని చేస్తున్నానని. ఇండియాలో అయితే Designations చెప్తారనుకుంటాను. ఇక్కడ అవేవీ ఉండవుగా. ఇప్పుడైతే నా కంపెనీ Products గురించి, profit-sharing ఉందా!, Boss మంచివాడేనా, కంపెనీలో ఎంతమంది పని చేస్తున్నారు? సంవత్సరం తరువాత Bonus ఉందా? ఎంత Rise ఇస్తారు? ఎంతకాలం మీరు ఆ కంపెనీలో పని చేయదలచుకున్నారు? కంపెనీ Future ఏమిటి? Last lay-off ఎప్పుడయింది? అని. ఇండియాలో అయితే ఉద్యోగము సంవత్సరానికి ఇంత ఇంక్రిమెంటు.. కాలక్రమేణా వచ్చే ప్రమోషన్లు. మరి యిక్కడ జీవితం బాగుండాలంటే ఒక్క Qualifications చాలవుగా! వాచకమూ, నడవడికా, Personality అన్నీ ఉండాలి. ఇలా అంటున్నానని ఆ ప్రశ్న వేయకండి బాబూ. ఇంకా పెళ్ళికాని ఆడపిల్లలకూ తమ భవిష్యత్తును గురించిన ఆలోచన్లుంటాయి, ఈ ప్రశ్నలకు తప్పకుండా జవాబు చెప్పాలి అనే బుద్ధి వైశాల్యం లేదు యింకా మన వాళ్ళకి. ఆ పిల్ల నాకంటే High style అంటోంది! అందుకనే చేసుకోలేదు అన్న మగపిల్లలు ఇక్కడ ఎంతోమంది. ఆడవాళ్ళ వ్యక్తిగత స్వాతంత్ర్యపు విలువలను గుర్తించి, వాటికి తగు విలువలనిచ్చే మగవారు యింకా అరుదే. అసలు వ్యక్తిత్వములకు ముసుగేసి ఇతరులను అనుకరించడము ఎందుకో! అమెరికా నుండి వెళ్తున్నామంటే ఎంతో Modern అనుకుని తెలివిలేని గొంతెమ్మ కోరికలు కోరడం అపహాస్యం. అదే విధంగా అమెరికా నుండి వస్తున్నారంటే ఎంతో గొప్పగా ఊహించుకుని తమను తము కించపరచుకోవడమూ తప్పే. ఒకరి మీద ఒకరు ADVANTAGE తీసుకుని తమ పనికోసం అసలయిన వ్యక్తిగత భావములను దాచిపెట్టడం వల్ల ఎన్నో ప్రమాదాలు సంభవించవచ్చు. ఏదో తమాషాగా పెళ్ళిచూపుల సినిమా రాద్దామనుకుని పెద్ద పెద్ద ఫిలాసఫీలో దిగిపోయాను. అసలు నేను చెప్పేది నాకే అర్థం కాదేమోనని భయంగా నుంది.

(ఇందులోని వ్యక్తిత్వాలు, సంఘటనలు కేవలం కల్పితాలు. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినవి కావు - కిరణ్మయి

స్వంత లాభం కొంత మానుక, పరుల మేలుకు పాటు పడవోయ్!
Slightly denting personal profit, Try to help others!!




CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 212-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS,NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE
VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

KNOW THY ROOTS:

19. WARANGAL DISTRICT:

Area: 12.875 Sq.Km. Population:2,301,374

Location: Longitude:$17^{\circ}9'-18^{\circ}36'$,Latitude: $78^{\circ}49'-80^{\circ}48'$.

Rivers: Maneru,Aleru,Paleru,Muneru

Literacy:Junior Colleges,Govt. 4,Private 4 Degree Colleges:Govt. Boys 3, Girls 1, Private 4.

Towns & Population: Warangal 338,018; Janagama 25,094;Dornakal 14,545, Mahabubabad 2150.

Power: 145,011 Kw; Hospitals 7, Sp. Hospitals 3; Dispensaries 5, Primary Health centers 17, Indian Medicine 1, Unani 5.

Industries: Small Scale 875, Heavy to Medium 3, Capital:44,000,000 Rupees.

Food Production: 493,000 Tons.

Specialities: Ramappa Temple, Fort of Kakatiya Dynasty, Thousand Pillars Temple.

20. Vizayanagaram District:

Area: 6537 Sq.Km. Population:1,809,698.

Rivers: Champavathi, Gostani, Sarada, Nagavali.

Literacy: Junior Colleges: Govt. 5, Private 1;Degree Colleges, Pri.5


Towns and Population: Vizayanagaram 115,209, Bobbili 36,230, Salur 36,009 Nellimarla 13,357, Parvathipuram 36,316, Kottavalsa 7,658.

Power: 128,760 KW; Hospitals: 11, Primary Health centers 15, Dispensaries 25.

Industries: Small Scale 362, Medium to Heavy 10: Capital; 52,000,000 Rupees

Food Production: 230,000 tons.

Specialities: Ferro-alloys corporation, Borra Caves, Homeland of Gurajada.



KELLY'S VIDEO STOP INC.

Wholesale Electronics & Video Movies

76-10 Roosevelt Ave.
Jackson Heights, N.Y. 11372
Telex: 961533
Kelly's Video NYK

565-2230
565-2118

**Krishna M. Vempaty**

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)

FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY

ROOM 302

NEW YORK, NY 10010

(212) 242-3333

# సన్నుతి - ప్రొఫెసర్ వేమూరి వేంకట రామనాధం*

NAIROBI - KENYA

నీ దివ్యత్వము

ఏవో యమర్త్యతేజ మిటకే దిగివచ్చి ప్రసన్నశిల్ప రూ
పోదయ సమ్మితం బయిన భూధరశృంగము నందు నీవుగా
పాదుకుపోయి యుండవలె. పన్నుకుపోయినవేళ్ళు బారులై
మేదినిదాటి దివ్యఫణిమీద నిలంబడియున్న తీరునన్.

లేదా లెక్కకు మించు వర్షములుగా రేయింబవ ళ్ళాకసం
బా దేశించినయట్లు వ్యగ్రమగు చిత్తం బంజలిందాల్చి శ్ర
ద్ధా దీక్షాంకితమైమెలంగు గద భక్తశ్రేణి యీ కోవెలన్
నీ దివ్యత్వము మా హృదంతరములందే పుట్టునో మెట్టునో.

సన్నిధి

ఎంతలో దూరముల్ శ్రమ యదృష్టవిధమ్ముగ నెంచి. ప్రౌఢ సీ
మంతిను లష్టదిక్సతుల మంజుల గండ విలాస శోభ ల
త్యంత ముదప్రమత్తత సమన్వయ మందిన యీ నగోపరి
ప్రాంతము చేరవత్తురు భవత్కరుణాకృతి గాంచ సజ్జనుల్.

కొండలు దాటి యేడు గుడి గోడలు చేరు టదొక్క యెత్తు: వే
ఱొండుగదా చలింప నటు లూగుచు నాగుచు. పంక్తినంటి సు
న్మండిగమేని దాటుట. క్రమమ్ముగ చేరుట ప్రాకినట్లు బ్ర
హ్మాండపు టద్దమైన భవదాలయ గర్భములోన నెట్టులో.

ఇంతకు నీ సమక్షము లభించుట యే నిమిసమ్ము సేపొ. ని
శ్చింతగ నిల్చి యా యచల చిన్మయ గోళయుగమ్ముగాని హ
స్తాంత నిసర్గ చిహ్నములు శంఖము చక్రముగాని. శ్రీస్మితా
క్రాంత విశాల వక్షమునుగాని. నిగూఢముగా కుదించి యే
కొంతగనైన కన్గొనల కూర్చి కొనంగను లేనుగా ప్రభూ.

నీ నగుమోము సొంపులకు నింతగ దగ్గఱి నిల్చి నాదృశల్
సోనలు చేసి నీదు కొనచూపుల వంకనె చూచుచుండినన్
కానగలేను నీవిపుల గాత్రము. చిత్రము. దేవళమ్ము చూ
రానిన వెల్లు వెల్లువ తరంగము లల్లిన నిండు టావిరిన్.

నాకున్ నీకును మధ్య నాల్గడుగు లైనన్ నీదు వాల్చూపదె
న్నో కల్పమ్ములు యోజనమ్ములుగ హాసోల్లాస సంపన్నమై
లోకానీకము చుట్టి వచ్చు చిపుడెట్లో నాకుగా నిల్చె నీ
ప్రాకారమ్మున నంచు తోచు. క్షణమాత్ర మ్మంతలో మెల్లగా
ప్రాకున్ కోవెల దాటి యంచు తన విశ్వానంత యానమ్ముమై.

*Our contributor: Prof. Ramanadham was a professor of commerce in Andhra & Osmania universities. After spending nearly 20years in the U.N. New York he is now on a special assignment in Kenya. Prof. Ramanadham is an author of many dance dramas & poems.

"You Only Need Experience, Established and Reliable Travel Service When You Fly, Why Not Try Us."

FOR ALL YOUR DOMESTIC & INTERNATIONAL TRAVEL NEEDS PLEASE CALL

RAMESH SAKARIA

FUTURES TRAVELS INC.

IATA ATC

Complete Travel Service
260 5th Ave., Suite 1206, NYC, NY 10001
Office (212) 532-2180 • Res. (212) 343-1379 eve
Remember to Call Futures for Your Trip to Florida this Summer for Motel Accomodation

VRD SYSTEMS
CONSULTANTS

SPECIALIZES
IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

# మందార మకరందాలు

భాగవతము దెలిసి పలుకుట చిత్రంబు
శూలి కైనఁ దమ్మిచూలి కైన
విబుధజనులవలన విన్నంత కన్నంత
తెలియవచ్చినంత తేటపఱుతు.

రామాయణం, భారతం, భాగవతం - ఈ మూడు గ్రంథాలు భారతీయసంస్కృతికి మూలకందాలు. భారతీయుల కట్టూ, బొట్టూ, నడకా, నాట్యం, ఆవేశం, ఆలోచన అన్నిటిపైన ఈ మూడు కావ్యాల ముద్ర ఉంది. ఈ మూడింటిలో రామాయణభారతాలకంటె భాగవతం అర్థం చేసుకోవడం కష్టం. కారణం? ఇందులో భక్తి కథలతోపాటు అక్కడక్కడ అతి జటిలమైన వేదాంతఘట్టా లుండడమే. శ్రీధరపండితుడు విడదీసిన చిక్కులను చూస్తేనేగాని ఒకపట్టాన ఇది అంతుపట్టదు. అందుకే పోతన్న విన్నవించుకున్నాడు— భాగవతాన్ని అర్థంచేసుకోవడం సులభం కాదని; తెలుసుకున్నదాన్ని తెలియజెప్పడం మాటలు కాదని. ఎవరికి? కవులకు మాత్రమేకాదు, ముగ్గురు మూర్తులలో అటు శివునికి ఇటు కమలభవునికి కూడా. ఇక మధ్యలో మిగిలినవాడు మాధవుడు. భాగవతం ఆ రమాధవుని కథే. ఆయనకథ తెలిసి పలకాలంటే ఆయనకే చెల్లుతుందేమో! ఆ భగవత్తత్త్వాన్ని తాను పండితులవలన తెలుసుకున్నంత, తన దృష్టికి తెలియవచ్చినంత తేటపరుస్తా నని పోతన్న చెప్పుకున్నాడు. మిగతా విబుధజను లెవ్వరో తెలియదుగాని వ్యాసభాగవతానికి వ్యాఖ్యానం వ్రాసిన శ్రీధరపండితుణ్ని మాత్రం పోతన్న ఆసరాగా తీసుకున్నాడు. వేదాంత ఘట్టాల వివరణలో శ్రీధరీయవ్యాఖ్య పోతన్నపాలిటి సువర్ణ భిక్ష

ఇమ్మనుజేశ్వరాధముల
కిచ్చి పురంబులు వాహనంబులున్
సొమ్ములుఁ గొన్ని పుచ్చుకొని
సొక్కి శరీరముఁ బాసి కాలుచే
సమ్మెటవాటులం బడక
సమ్మతి శ్రీహరి కిచ్చి చెప్పె నీ
బమ్మెరపోతరా జొకఁడు
భాగవతంబు జగద్ధితంబుగన్.

విశ్వశ్రేయం కవితాలక్ష్యం. దానిని దబ్బుకోసమో డాబుకోసమో ధనికులకో అధికులకో అమ్ముకోవడం ఆత్మవంచనం. ఇది ప్రాయికంగా ఆధునికదృక్పథం. ప్రయోగగర్భితమైన ఈ దృక్పథాన్ని ఆనాడే ఉద్ఘోషించినాడు బమ్మెరపోతరాజు. నరాంకితాన్ని నిరసించడం అప్పటికి అపూర్వమే కాదు, సాహసోపేతం కూడా. ప్రభుస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య దృక్కోణాన్ని ప్రదర్శించడం పోతరాజు స్వచ్ఛంద వ్యక్తిత్వానికి నిదర్శనం. మెత్తమెత్తగా కవిత్వం వ్రాయడానికి పేరువడ్డ ఈ కవి సుత్తెతో కొట్టినట్టు "మనుజేశ్వరాధముల"ను నిరసించినాడు. తాను నమ్మిన పరంధామునికే భాగవతకృతిని సమర్పించినాడు. ఆ సమర్పణంలో స్వార్థం లేదు. జగద్ధితమే— లోకహితమే దాని చరమార్థం.

పోతన్న అనగానే మొట్టమొదట గుర్తు కొచ్చే ఈ పద్యం అతనిది కాదనీ ఎవరో వ్రాసి చేర్చిం దనే అభిప్రాయం కూడా లేకపోలేదు. వ్రాసిన దెవరైనా ఇందులో ప్రత్యక్షరంలో పోతన్నవ్యక్తిత్వమే సాక్షాత్కరిస్తున్నది.

డా.. సి.నారాయణరెడ్డి

బమ్మెర పోతనామాత్యుని భాగవతము లోని కొన్ని
పద్యములకు మధురమైన వ్యాఖ్యలు.
యువభారతీ ప్రచురణ నుండి
పునర్ముద్రితము —— కృతజ్ఞతలతో

WITH THE BEST COMPLIMENTS FROM:

V E N K A T A  S.  G O R T I

ATTORNEY AT LAW

349 East 149th Street
Suite 710
BRONX, NY 10451.

(212) 292-4403

01845 1284

N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP
EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

*Vivek Bendre*
VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704
NEW YORK, N.Y. 10017
TEL: 212/557-1114/15/54
TLX: WU 128250

# 'తెలుగు కళా సమితి' న్యూ జెర్సీ ఆధ్వర్యాన 'ఆంధ్రజ్యోతి' సచిత్రవారపత్రిక నిర్వహిస్తున్న 1985 ఉగాది మినీకథల పోటీ ఫలితాలు

అమెరికాలో నివసిస్తున్న తెలుగువారు తమ మాతృభాషమీద ప్రేమతో తెలుగు రచయితలు. రచయిత్రులపై అభిమానంతో వారిని ప్రోత్సహించడానికి "ఆంధ్రజ్యోతి" సచిత్ర వార పత్రికద్వారా మినీ కథల పోటీని నిర్వహిస్తున్న విషయం ఎల్ల రెరిగినదే. తెలుగు కళా సమితి, న్యూ జెర్సీ ఆధ్వర్యాన వెలువడే హోమ్ మాగజైన్ "తెలుగు జ్యోతి"లో ఈ బహుమతి పొందిన 12 కథలూ నెలకు ఒక కథ చొప్పున 12 మాసాలు అక్కడ పునర్ముద్రిత మవుతాయి.

"ఆంధ్రజ్యోతి" సచిత్ర వారపత్రికలో ఒక్కొక్క కథకి రు. 250/- చొప్పున బహుమతులు గెలుచుకున్న 12 కథలూ వరుసగా ప్రకటించిన అనంతరం. న్యూజెర్సీ నుంచి వెలువడే "తెలుగు జ్యోతి" పత్రికలో మాసం మాసం ఒక కథ చొప్పున పునర్ముద్రిత మవుతాయి.

### రు. 250/– చొప్పున బహుమతి పొందిన 12 కథల జాబితా

1. మొగలి పొత్తి —శ్రీమతి ఆదిమధ్యం రమణమ్మ, విశాఖపట్నం
2. మొదటి చూపు —శ్రీ కుందుర్తి రవీంద్రనాథ్, బొంబాయి
3. యాన్ ఇండియన్ స్టోరీ —శ్రీ పులిపాక శ్రీరామచంద్రమూర్తి, విజయనగరం
4. బుట్టబొమ్మలు —శ్రీ భట్టిప్రోలు కృష్ణమూర్తి, ఒంగోలు
5. బాలవాక్కు —శ్రీఉదయిని, హైదరాబాద్
6. తప్పెవరిది? —శ్రీ బందరు దుర్గాప్రసాద్, కవిటి
7. గొప్ప మనసు —కుమారి ఎ. రంగ, విశాఖపట్నం
8. మల్లెపూలు —శ్రీ బోయి జంగయ్య, నల్లగొండ
9. లాజిక్ —శ్రీమతి పుష్పా త్రినాథ్, ఖరగ్‌పూర్
10. తెగింపు —'కనకవల్లి', హైదరాబాద్
11. దొంగలు —'కేసరి', విశాఖపట్నం
12. ముష్టిఘాతం —ఎస్. ఎ. రవూఫ్, కాకినాడ

### కన్సొలేషన్ బహుమతి రు. 100/– పొందిన ఆరు మినీ కథలు

1. స్వేచ్ఛ— శ్రీ దీర్ఘాసి విజయభాస్కర్, చింతపల్లి
2. సాంప్రదాయం— శ్రీ ముళ్ళపూడి శేషకుమార్ & శ్రీ ఆర్.బి.యస్. ప్రసాద్, హైదరాబాద్
3. ఎంతెంత దూరం?— శ్రీ శంకరమంచి పార్థసారథి, హైదరాబాద్
4. అద్దం— శ్రీ శివల జగన్నాథరావు, విశాఖపట్నం
5. గతి— శ్రీ గుడిమెట్ల గోపాలకృష్ణ, విశాఖపట్నం
6. 'కరణం' పోటు— శ్రీ ఎన్. తారకరామారావు, విజయవాడ

తెలుగు కళా సమితి, న్యూజెర్సీవారి మినీ కథల పోటీకి 560 కథలు పరిశీలనకు వచ్చాయి. లబ్ధ ప్రతిష్ఠుల నుంచి కొత్త రచయితల వరకు ఎంతో ఉత్సాహంతో పాల్గొని యీ పోటీని జయప్రదం చేసినవారందరికీ మా ధన్యవాదాలు, ఉగాది శుభాకాంక్షలు.

—ఎడిటర్

మే 1985 సంచికలో పై వార్త ప్రచురించాము. కానీ, Postal problems వల్ల కొందరికి ఆ పత్రిక చేరలేదని తెలియవచ్చింది. అందరికీ తెలియపరచవలెననే ఉద్దేశ్యముతో ఈ వార్తను మళ్ళీ ప్రచురిస్తున్నాము. ఈ నెలకు యింకా ప్రచురించబడ్డ కథలు అందనికారణంగా [illegible]నుండి పై బహుమతి పొందిన కథలను ప్రచురించ గలమనే అనుకుంటున్నాము –

— కె.ర.

## PROBLEM OF THE MONTH

**MAY 85**

1. Name two fairly commonly used 'Longest Words' in English (Say, each one should be about 21 letters long).

ANSWER:

1. INCOMPREHENSIBILITIES
2. DISPROPORTIONABLENESS

**JUNE 85**

Whether it is a leap year or regular year February month is the shortest. Amongst the other eleven months which month is the longest and which one is the shortest?

(ANSWER IN THE NEXT ISSUE)

....

YOUR CONTRIBUTIONS ARE WELCOME


You have a friend



FOR YOUR EVERY BANKING NEED

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

DEPOSIT ACCOUNTS
CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account
INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business
OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.
" OUR SPECIALITY – BANKING BY MAIL "

K.V.Rao

ANSWERS TO THIS MONTH'S TELUGU JYOTHI'S 20 QUESTIONS.

1. Many temples in India have used gold leaf or thin plate on their walls and pillars, leave alone on the deities. Tirupati has a gold plated sheet covering the main gopuram. Amritsar has golden temple, where goldsheet was used to cover the main gopuram. But the highest amount of the gold - about a ton or more of gold was used as a sheet on the pillars and walls of the potala palace, the palace of Dalai Lama, the spiritual head of Tibetian Buddists, in Lhasa, Tibet. Please remember, we also have a "Temple of Gold" in Mondsville, W. Va., constructed by Hare Krishna people and they have used gold plating in some places and gold sheets in some places.
2. The first modern news agency was found by Mr. Charles Havas, a Frenchman in 1832. He used pigeons to bring home the news collected in various centres. In 1848 , New York City organised The Associated Press, a collection of six News media who collectively agreed to share the news and the expenses with it. Telegraph was discovered about this time and this gave them the necessary boom.
3. Until a few years ago, Encyclopedia Brittanica with its 28 volumes was holding the title of the world's Largest Book - consisting of 754 volumes, weighing some 2.5 tons requiring 41 meters of shelf space to keep the entire set.
4. The Sun is orbiting around the center of the Milky Way galaxy, a giant disc of stars. In this galaxy, the sun is but one of some 200 billion stars. The sun along with its planets, including the Earth moves 250 km each second on its journey around the center of the Milky way. Earth takes one year to go around the sun, while the sun takes 250 million earth years to complete the orbit around the center of the Milky way. This is called a galaxy year. Dinosaurs lived one galactic year ago!
5. You guessed it right! Radio City Music Hall of New York, with a capacity of 6,200 seats.
6. Indian National Congress. Its first session took place in Bombay in 1885. The first President was W.C.Benerjee. In November 1969, it split into Congress party and Organisation Congress, which dissolved itself ultimately in 1977 to form Janata Party. Congress Party continued as it was, until Jan 1978 when Congress (I) separated out and now they are the rulers.
7. The first Indian Satellite, Aryabhatta was launched on April 19th, 1975, with the help of a Soviet Intercosmos rocket and went into orbit around the earth. It was expected to stay in space for about 2.5 years, but didnot last that long.
8. Of the 1652 "mother tongues" (languages) of India, 33 are spoken by more than one lakh of people. They are : Hindi, Telugu, Bengali, Marathi, Tamil, Urdu, Gujarathi, Malayalam, Kannada, Oriya, Bhojpuri, Punjabi, Assameese, Chattisgarhi, Maghadi, Maithli, Marwari, Santali,Kashmiri, Rajashni, Gondi, Konkani, Dogri, Gorkhali(Nepali), Garhwali, Pahari, Bhull, Oraon, Kumaoni, Sindhi, Laman, Tulu and Bagri in order of number of speakers.
9. "Bengal Gazzette" started on Jan 29th, 1780 at serampore, near Calcutta was the first ever newspaper to come out in India. It was started by A. Hickey. This pioneering effort was joined by many more news papers within a short time. Later "Englishman" (former name "John Bull in the East") became the leader amongst sales. Most of the present day newspapers and magazines say 95% of them have originated after Independence.
10. Japan! Although USA and several other European countries manufacture Robots, Japan is the leader in this field.
11. India has 22 states and 7 union territories. Amongst these, Sikkim state is the lowest, area-wise, about 7,299 Sq. Km., while Lakshadeep islands with 32 Sq.Km. area is the lowest amongst the Union Territories.
12. Rats !!! Did you guess it correctly? Rats outnumber the human population in India eight times to one ! Believe it or not, even USA has a rat menance. But they are under fair control expcept in big cities like New York. Food destruction by rats has been minimised in USA, thanks to good storage spaces and pesticides.

CONTD ON 25

13. Kerala and Chandigarh (amongst States and Union Territories respectively) have the highest leteracy rate at about 70% and 65% respectively. Andhra Pradesh ranks 7th from the bottom!
14. The oldest Rose garden (which is still in good condition) is the one at Hildesheim Cathadral in Germany and is about 1000 years old.
15. The famous detective, Sherlock Holmes, a fictional character, created by Sir Arthur Conondyle, has been played by at least 30 actors in various languages in about 100 films.
16. It is true there is one such Animal Theatre, perhaps the only one of its kind, in Moscow, USSR. The animal cast presents scenes from fairy tales and fables and is watched by inmates like cats, dogs, foxes, wolves etc. plus the curious human onlookers.
17. Speed, not alcohol, is considered to be the chief cause of accidental deaths. (Most accidental deaths occur in auto related ones).
18. "Kalpavruksha" is a term used for a plant or tree, every part of which is used by mankind to the best possible way. Many plants envy for this - the mango, the banana, the coconut, the palmyra etc. But amongst all these coconut tree is the only one which deserves that title, as per our Vedas.
19. Ronald Reagen was endorsed by The Professional Air Traffic Controllers Union (first Union to endorse him)..later they regretted it, as he, as President, fired the Air Traffic Controllers when they went on strike.
20. Of course, professional BOXING, the beastliest of all games and sports! Lieterally two people fight worse than beasts, very often both are rewarded with millions of dollars. Except in Lotto, no person can ever win such millions within minutes!


INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

RAM KOLLURI

CERTIFIED FINANCIAL PLANNER

**CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.**

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

# ఓ కప్పు కాఫీ

శ్రీహర్ష

## తరవాణీ తాటి ముంజెలూ


ఎండలు మండుతున్నాయి. కాళ్లు మంట పెడుతున్నాయి. రొమాంటిక్ రచయితలయితే ఈ వేడిని ప్రేమ జ్వరంతో పరిపోలుస్తారనుకుంటాను. ఎరుపూ ఎర్ర రంగూ ఇష్టమైనవాళ్ళకి ఈ వేడి పతితులూ భ్రష్టులూ అయిన అసహాయుల గుండెల్లో మంటల్లాగా కనిపిస్తాయి.

ఏ ఇంటికేగినా ఎందు కాలిడినా చల్లటి మంచినీరు ఇస్తే తీయకన్న పన్నీరుకన్న చల్లని నీరు గొప్పది అనిపిస్తోంది. ఉన్నవారు రకరకాల శీతల పానీయాలు తయారు చేసి షర్బత్ అనో, కూల్ డ్రింక్ అనో పేరు పెట్టి ఇస్తారు. కాస్త వలచగా తయారు చేసి మరో గ్లాసు ఇచ్చేస్తే అదే మర్యాద చందనతాంబూలాది సత్కారాలకన్నిటికీ ప్రతీక అవుతుంది. మరి దేవుళ్ళమీద నాలు గళితలు వేసి నవరత్న ఖచితసింహాసనార్థం అక్షతాం సమర్పయామి అనడంలేదూ! అలాగ. కడుపు నిండా నీరు పట్టేస్తే మిగిలిన ఘన పదార్థాలు పేరుకి పెడితే చాలు. పెట్టకపోయినా ఫరవాలేదు. ఉష్ణముష్ణేన శీతలం అని అంటే గృహిణి ఒప్పుకోదు. వొంటింటిలో వేడి ఎక్కువ కదా!

మేము ఢిల్లీ వొచ్చిన వేళా విశేషం కాబోలు ఇక్కడ ఈ సంవత్సరం ఎండలు కరువుతీరా కాసేస్తున్నాయి.

మొన్నటిదాకా చలీ అలాగే విపరీతంగా వున్నది. అయితే ఈ వేడికి తగిన ఉపశమనాలూ వున్నాయి. నిమ్మకాయ నీరూ, ఇఫ్కొజా తర్బూజ్ ఫలాలూ చల్లచల్లగా పంచదారతో సహా ఇవ్వడానికి పుచ్చకాయ దానికి కూడా చాలా బాగుంటాయి. లీచీలూ అలాగే. డబ్బు ఏం చేసుకోవాలో తెలియక బాధపడేవారు మామిడిపళ్ల రసరూపంలోనో ఖండరూపంలోనో ఇస్తూవుంటారు. ఈ శీతల పరిచర్యలయ్యాక మళ్ళీ ఆ ఎండలోకి వెళ్ళాలంటే కష్టంగా వుంటుంది.

వీటన్నిటితోనూ వేసవి కాలం ఎలాగో వెళ్ళిపోతోంది. రోజుకి మూడుసార్లు స్నానం చెయ్యొచ్చును. ఆరుబయట గాలిలో కూర్చోవొచ్చును





అవన్నీ బాగానే వున్నాయి. కాని ఏ. పి లో కూర్చున్న నాకు గతకాలం ఈ వేసవిలో గుర్తువొస్తూనే వుంటుంది.

ఆ రోజుల్లో మామిడిపండ్ల రుచే వేరు. బంగినపల్లి రుచి ఎలాగ వుండాలో అలాగే వుండేది. సగం పుల్లగా సగం చప్పగా కాదు. దేశవాళీరకాలు వందల లెక్కన బంగినపల్లి సువర్ణరేఖ రసాలు లాటివి డజన్ల లెక్కనా బేరాలు జరిగేవి. డజనుకి రెండుపళ్ళు ఎక్కువ యిచ్చేవారు. కొత్త ఆవకాయి అన్నంతోనూ గడ్డ పెరుగు అన్నంతోనూ ఈ మామిడిపళ్ళు నంజుకుని తింటుంటే కోరికలంటూ ఏమీ మిగిలేవికావు. ఆ తరవాత నిద్రపోతే పగటి కలలైనా సరే స్వీట్ డ్రీమ్స్‌గా ఉండేవి.

కొత్త ఆవకాయతో తరవాణి అన్నం తినేవాళ్ళం. ఫైవ్‌స్టార్ హోటళ్ళన్నీ కలిపి పనిచేసినా ఆ రుచి తెప్పించలేరు. పుల్లపుల్లగా ఉండి తల్లిప్రేమ లాగా ఉండేది ఆ తరవాణి. మాంచిఎండివేళ ఆ చల్లటిఅన్నం తిని(కొత్త ఆవకాయ మరచిపోవద్దు) ఆ తరవాణి తాగితే కోరుకున్న కొత్త జన్మ ఎత్తినంత హాయిగా ఉండేది. ఆ తరవాత పెద్ద చెట్టుకింద కూర్చుంటే ఇంక కోరవలసింది ఉండేదికాదు— రాత్రివెన్నెలా. దగ్గరికొస్తూవున్న మల్లెపువ్వుల వాసనా తప్పితే. అప్పుడు మల్లెలు వందల లెక్కన ఇచ్చేవారు. ఇల్లాలు మల్లెలు పెట్టుకుంటే ఇల్లంతా గుబాళించేది.

తాటి ముంజెలు తిని ఎన్నాళ్ళయిందో.

ఆ ఎండల్లో పొలాలలో నడిచి చెట్టు కింద కూర్చుని తాటికాయలు కొట్టించి ఆ ముంజెలు తీయించి తినడం మరపురాని అనుభూతిగా మాత్రమే మిగిలింది. లేత లేత ముంజలని పరిపోల్చాలంటే కాళిదాసు దిగి రావాలి. వొచ్చినా ఆయన ముంజెలు తింటూ "వీటికి ఉపమాన మేమిటయ్యా! వాటికవే సాటి" అంటారనుకుంటాను.

అప్పటి వేసవులే వేరు. రోళ్లు బద్దలయేవి. ఇప్పుడు పిండిమిల్లూ మిక్సీలూ వొచ్చాయి. అంతా ఫెర్టిలైజర్ యుగం. కాని జ్ఞాపకాలెక్కడికి పోతాయి! అవి చల్లటి జ్ఞాపకాలు! మనసులో మల్లెలు!

## దోపిడీ నశించాలి

గోపీనాథ్ నిర్మించిన తొలి చిత్రం "విప్లవం" బాక్సాఫీస్ హిట్ అయ్యింది. దాంతో అదే రకంగా విప్లవాత్మక చిత్రం మరొకటి నిర్మించాలని నిర్ణయించుకున్నాడు. కథ సిద్ధమైంది. చిత్రం పేరు "దోపిడీ నశించాలి". కొత్తవాళ్ళతో నిర్మించమని ఎవరో ఇచ్చిన సలహా నచ్చి ఆ రకంగానే చెయ్యాలనుకున్నాడు. "కొత్త నటీనటులు కావలెను" అన్న మకుటంతో పత్రికా ప్రకటన ఇచ్చాడు. ఎన్నో అప్లికేషన్లు వచ్చాయి. .... వాటిలో కొన్ని నచ్చాయి. ఇంటర్వ్యూలకు పిలిచాడు. అమ్మాయిలలో "సురేఖ" అనే ఆమెను సెలక్టుచేశాడు అబ్బాయిలలో "శ్రీకాంత్"ని ఎన్నుకున్నాడు. వాళ్ళిద్దరికీ "దోపిడీ నశించాలి" చిత్రంలో నాయికా నాయకులుగా ఛాన్సు ఇస్తానని చెప్పాడు. వాళ్ళిద్దరి ముఖాలలో ఆనందం వెల్లివిరిసింది.

సురేఖతో ఏదో మాట్లాడాడు. ఆమె ముందు అంగీకరించలేదు. ఆమెకు భవిష్యత్తుపై ఆశలు చూపించాడు.. పాపం.. ఆమె లొంగిపోయింది.

ఆ తర్వాత శ్రీకాంత్‌తో మాట్లాడాడు. కొంత సొమ్ము పెట్టుబడిగా పెడితేనే ఆ హీరో ఛాన్సు ఇస్తానన్నాడు. ముందు ఒప్పుకోలేదు శ్రీకాంత్. అతనికూడా ఏవేవో ఆశలు చూపించాడు. భావి తరంలో హీరో కావడానికి ఈ బంగారు అవకాశం వదులుకోవద్దన్నాడు. ఒప్పుకున్నాడు శ్రీకాంత్.

సురేఖ, శ్రీకాంత్‌లు నాయికా నాయకులుగా "దోపిడీ నశించాలి" చిత్రం తయారయింది. విడుదలయిన మర్నాటి నుంచీ మంచి కలక్షన్సు వచ్చాయి. బాక్సాఫీస్ హిట్ అయింది. పాతిక సెంటర్లలో నూరు రోజులు నడిచింది. పది సెంటర్లలో పాతిక వారాలు నడిచింది. నిర్మాతకీ, హీరో హీరోయిన్లకీ సన్మానాలు చేశారు.


"నా ఆశయాలకు ప్రతిరూపం" ఈ చిత్రం.... అన్నాడు గోపీనాథ్.


"దోపిడీ నశించాలి" చిత్రంలో నటించిన సురేఖ, శ్రీకాంత్‌లు తమని గోపీనాథ్ దోచుకున్న తర్వాతే అవకాశం ఇచ్చాడని చెప్పుకోలేకపోయారు.

పైగా ఆ ఇద్దరూ—

"నిర్మాతగారి ఆశయాలకు అద్దం యీ చిత్రం...." అన్నారు.

—పాలకూర సీతాలత





# COME SEE INDIA THROUGH OUR EYES.



India. Exotic. Mysterious. A land like no other.

White tigers. Pink cities. Sacred rivers. Enchanted days and nights.

The incredible variety of India is matched only by the incredible variety of Air-India tours.

Tours to match your desires and interests.

We have a lot more tours than anyone else because, obviously, no one knows India like we do.

Ask your travel agent or fill in this coupon.

We'll be seeing you.

**AIR-INDIA**
400 Park Avenue, New York, NY 10022
Tell me all about your India tours.

Name

Address

City, State, Zip

Phone

My travel agent is

**The Festival of India is coming to the USA in 1985-1986**

एअर इंडिया **AIR-INDIA**

TOLL-FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; N.Y. City 212-751-6200

# కుమారి పద్మప్రియ జొన్నాడ

(శ్రీమతి పద్మినీ రామచంద్రన్ శిష్యురాలు)

# భరతనాట్య రంగ ప్రవేశము

జూన్ 15, 1985

అందరూ విచ్చేయ వలసినదిగా కోరుతున్నాము - జొన్నాడ దంపతులు



Orchestra
by
Padmini Institute of Fine Arts

| | |
|---|---|
| GURU | Padmini Ramachandran |
| NATTUVANGAM/VOCAL | Radha Balasubramaniyan |
| VOCAL | Prabha Raghunathan |
| MRIDANGAM/TABLA | V. Krishna Kumar |
| VIOLIN | Ranjani Swamy |
| VEENA | Savitri Subramaniam |
| FLUTE | Dr. Mehta |
| THAMBOORA | Saroja Ganapati |



SAVITRI AND RAMA JONNADA
cordially invite you with family
to attend

## THE BHARATHA NATYA ARANGETRAM

(Classical Indian Dance Début)

of their daughter
PADMA PRIYA
at 6:00 P.M. on Saturday
June 15, 1985 at the
Auditorium of
Morristown High School
Morristown, New Jersey

Phone (201) 267-1764

From New York/Connecticut

Take George Washington Bridge to Route 80 West - travel for about 25 miles to Route 287 South - take exit 32 on Route 287 - follow Morris Avenue, Business District signs to (Morristown circle) 24 West - go 1/4 mile (3 signal lights from circle) - make right at Atno Avenue (Texaco gas station is to your left) - the school parking lot is on Atno Avenue to your left.

From Southern New Jersey

Take 287 North - take exit 31 - make left at the signal light - follow 24 West signs - from Morristown circle follow instructions as above.